# సుఖతీరాలు

## కంచుమర్తి వెంకటేశ్వరరావు

"మరోసారి ఆలోచించు రాజ్యం అబ్బాయి చిన్న వయసులోనే వ్యాపారంలో మెళకువలు సంపాదించి లక్షలకు లక్షలు ఆర్జిస్తున్నాడు మన అమ్మాయి ఆ ఇంట్లో సుఖ పడుతుంది అని ఇంకా ఏదో చెప్పబోతున్న మాధవ వర్మ గారికి అడ్డు పడింది రాజ్యం

ఇప్పుడు మనఇంట్లో అమ్మాయి సుఖపడడం లేదా! మీరూ లక్షలు సంపాదించి మమ్మల్ని బంగారంతో నింపు తున్నారు అమ్మాయి ఆడిందే ఆటగా మహరాణిలా చూస్తున్నారు ఇంకా ఏ సుఖం తక్కువయింది మీరు ఎన్నైనా చెప్పండి భారతిని అతని కిచ్చి పెళ్ళి చేయడం నాకంతగా ఇష్టం లేదు "

ఖచ్చితంగా చెప్పేసింది రాజ్యం

మాధవవర్మ గారు మరి మాట్లాడకుండా డైనింగ్ టేబిలు దగ్గర నుండి లేచి తన గదిలోకి వెళ్ళి పోయారు అతను భార్య మనస్తత్వాన్ని ఈ ఇరవై ఏళ్ళ సంసార జీవితంలో సరిగ్గా తెలుసుకోలేక పోయారు అలాగని వారిద్దరి మధ్య కీచులాటలు గాని అభిప్రాయ భేద లు గాని లేవు తను ఏ పని చేసినా భార్యకు చెబుతారు రాజ్యం సరేనంటుందే గాని ఎప్పుడూ వ్యతిరేకించదు ఒక్క విషయంలో మాత్రం అదే డబ్బు సుఖం ఈ పదాల నిర్వచనాల దగ్గర కొచ్చే సరికి రాజ్యం మౌనంగా ఉండి పోతుంది మాధవ వర్మ గారు రెట్టించి అడిగినా రాజ్యం సమాధానమిచ్చేది కాదు

వారం రోజుల క్రితం మొదటి సారిగా భారతి పెళ్ళి ప్రస్తావన వచ్చింది ఆ ఇంట్లో, అంత వరకూ భారతి పెళ్ళి గురించి ఆలోచనే రాలేదు అందాల భరిణె ఇంట్లో అందరికీ ముద్దుల పాప వారి కళ్ళకు వెలుగు నిత్యం తమ కళ్ళ ముందు ఉండాలని కోరుకుంటున్న తల్లి తండ్రులు అయితే ఎంత డబ్బున్నా , గారాల కూన అయినా ఆడపిల్లలను పరాయి ఇంటికి పంపించడం తప్పదుకదా! పెళ్ళి మధ్య తరగతి కుటుంబానికైతే సమస్యగానీ బిజినెస్ మేగ్నెట్ మాధవవర్మ లాంటి వాళ్ళకది చిన్న విషయం ఆలోచన రావాలే తప్ప అమలు పరచడం ఎంత డబ్బుకు డబ్బు అందానికి అందం గల భారతి పెళ్ళికి సిగ్నల్ ఇస్తే ఆమెకు ఇష్టమైన వరుడిని క్షణాల్లో తీసుకు రాగలరు మాధవవర్మ గారు

ఆ సంవత్సరమే బియ్యే పాసయింది ఇక చదవనని చెప్పింది మాధవ వర్మ గారు తమ అంతస్తుకు తగిన వాడిని చూసారు కుర్రాడు మంచివాడు ఆ వయసులోనే వ్యాపారంలో తెలివి తేటలతో పాటు లక్షలు సంపాదిస్తున్నాడు

ముందు ఈ విషయం భారతికి చెప్పకుండా భార్య చెవిలో వేసారు భార్య సంతోషిస్తుందను కున్నారు గానీ వ్యతిరేకించడంతో ఆశ్చర్య పోయారు

రాజ్యం ఆలోచన ఏమిటి?

అదే సమయంలో రాజ్యం డైనింగ్ హాల్లోనే కూర్చుని ఆలోచిస్తుంది

స్త్రీకి ఏం కావాలి? డబ్బు , సుఖం అందమైన జీవితం అనురాగ రంజితమైన సంసారం దేనికి ప్రాధాన్యత ఇస్తుంది స్త్రీ డబ్బుంటే దేన్నయినా సంపాదించ వచ్చు అనుకుంటారు కానీ రాజ్యం ఆలోచన మరో రకంగా ఉంది డబ్బు సంపాదనలో మగవాడనే భర్త ప్రతి నిముషం ఆశ్రమలోనే మునిగి పోతే భార్యకు కావలసిన నగలు, కార్లు, హోదా ఇస్తే సరిపోతుందా?

రాజ్యం ఇరవై ఏళ్ళ సంసారంలో భర్తతో గడిపింది రోజులు లెక్క పెట్ట వచ్చు అలాగని భర్త ప్రేమ లభించక పోలేదు తన ప్రాణంలో ప్రాణంగా ప్రేమిస్తున్నారు అభిమానిస్తున్నారు ఇంట్లో ఉన్నంత సేపు రాజ్యం దగ్గరే ఉంటారు ఎక్కడకు వెళ్ళాలన్నా కారు ప్రతీ పనికి నౌకరు ఇక లోటు ఏమిటి?

స్త్రీగా, సంసారిగా భర్త ప్రేమ, అనురాగం ఇంకా కావాలి అనుకునే రాజ్యం కోరిక కోరికగానే ఉండి పోయింది తన భర్త నిత్యం తన కళ్ళ ముందు ఉండాలనుకునే తత్వం గలది కానీ వ్యాపారస్తుడికి అది సాధ్యమా?

ఇవీ తన ఆలోచనలని ఏ రోజూ భర్తకు చెప్పలేదు చెప్పినా ఫలితం ఉండదు కాబట్టి

తన కూతురు కూడా తన మార్గంలో పయనించ కూడదు లక్షణంగా ఉద్యోగం చేసుకున్న వాడికిస్తే కూతురు సుఖ పడుతుంది సంపూర్ణమైన సంసార జీవితంలో రోజుల్ని క్షణాలుగా గడుపుతుంది ఉదయం భర్తను ఆఫీసుకు సాగనంపి సాయంత్రం అందంగా తయారై అతని గురించి నిరీక్షిస్తూ చిరునవ్వులతో రిసీవ్ చేసుకోవడంలో అందమైన అనుభూతి ఉంటుంది షికార్లు సినిమాలు చేయి చేయి జత కలుపుకుని ఆనందంగా తిరగవచ్చు కూతురు తమ కళ్ళముందు అలా తిరగాలి

ఇటువంటి ఆలోచనలు గల రాజ్యం భర్త తెచ్చిన సంబంధాన్ని అంగీకరించ లేక పోయింది

చాలా సేపు అలా ఆలోచిస్తూ కూర్చుండి పోయిన రాజ్యం 'మమ్మీ' అనే పిలుపుతో ఉలిక్కి పడింది

సారీ మమ్మీ లేటయింది షాపింగ్ కని బయటకు వెళ్ళితే టైముందని సినిమా ప్రోగ్రాం వేసింది లలిత

భారతి గబ గబ డ్రెస్ మార్చుకుని అన్నం దగ్గర కూర్చుంది

కూతురును మురిపెంగా చూసింది రాజ్యం

భారతి మమ్మీ, డాడీకి గుడ్ నైట్ చెప్పి తన గదిలోకి వెళ్ళి పోయింది

రాజ్యం నీకిష్టం లేని పని నేను చేయను అయితే రేపు భారతికి ఈ విషయం చెప్పి అభిప్రాయం తెలుసుకుంటాను తర్వాత నువ్వు మాట్లాడు మీ ఇద్దరికీ ఇష్టమైతేనే ఆ కుర్రాడిని చూడ్డానికి రమ్మని కబురు పంపిస్తాను లేదా మరో సంబంధం చూద్దాం

అన్నారు మాధవవర్మ గారు మంచం మీదకు చేరిన భార్యతో రాజ్యం మాట్లాడలేదు

* * * * *

ఉదయం ఏడయింది భారతి మంచం మీంచి దిగలేదు బెడ్ కాఫీ కప్పు పట్టుకుని కూతురు

గదిలోకి వెళుతున్న రాజ్యంను ఆఎ మాధవవర్మ గారు కప్పును తను తీసుకుని గదిలోకి వెళ్ళారు మరో చేతిలో అబ్బాయి ఫొటో పట్టుకుని

రాజ్యం నవ్వి వంటగదిలోకి వెళ్ళింది

పావు గంట తర్వాత బయటకు వచ్చారు

కూతురు ఏమన్నదో రాజ్యం అడగలేదు

మాధవవర్మ గారు టిఫను చేసి వెళ్ళి పోయారు

భారతి లేచి స్నానం చేసి బట్టలు మార్చుకుని మమ్మి చెంతకు చేరింది  రాజ్యం తన అభిప్రాయం చెప్పి కూతురి ఆలోచన తెలుసుకోవాలి అనుకుంది ఇంతలో భారతి స్నేహితురాలు లలిత రావడంతో మాట్లాడలేదు

స్నేహితురాళ్ళిద్దరూ గదిలో కూర్చున్నారు కబుర్లు చెప్పుకుంటూ

రాజ్యం మళ్ళీ ఆలోచనల్లో పడింది

రెండ్రోజుల క్రితం లేడీస్ క్లబ్‌లో వచ్చిన పెళ్ళి టాపిక్ గుర్తుకొచ్చింది రాజ్యంకు

క్లబ్బులో ప్రొఫెసర్లు డాక్టర్ల భార్యలు సంఘంలో డబ్బు హోదా ఉన్న మగాళ్ళ భార్యలందరూ మెంబర్లు పేకాట ఎక్కికల టాపిక్‌లే ఎక్కువ దొర్లుతుంటాయి ఉపయోగకరమైన విషయాలు చాలా తక్కువ రాజ్యం మెంబరయినా రెగ్యులర్‌గా వెళ్ళదు నెలకొకసారి అదీ మరీ బోరు అనిపిస్తేనే వెళుతుంది

ఆరోజు కబుర్లలో డాక్టర్ వసుంధర అడిగింది

భారతికి సంబంధాలు చూస్తున్నారా అని

మాధవవర్మ గారు మంచి బిజినెస్ మేగ్నెట్‌నే చూస్తారు అంది లాయర్ భార్య

నాకు మాత్రం మంచి ఉద్యోగస్తుడిని చూసి పెళ్ళి చెయ్యాలని ఉంది  అని తన అభిప్రాయం చెప్పింది రాజ్యం

మీరు ఆ ఉద్దేశ్యంలో ఉంటే చెప్పండి చాలామంది పెళ్ళి కాని డాక్టరు లాయరు కుర్రాళ్ళ ఎడ్రసులు నేను చెబుతాను

అంది వెంటనే డాక్టర్ వసుంధర

తన కూతురును డాక్టర్‌కో లాయర్‌కో ఇచ్చి పెళ్ళి చేస్తే సుఖపడుతుంది అనుకుంది వ్యాపారంలో గడిపే ప్రతీ నిముషం రూపాయలతో సమానం అదే ఉద్యోగస్తుడైతే భార్యతో గడిపే ఆ నిముషం అనురాగమయం డబ్బు ఇవ్వలేని తృప్తి ఆనందం భర్త ప్రేమ అనురాగం ఇస్తుంది

కొంత సేపయింతర్వాత రాజ్యం కూతురుతో మాట్లాడ్డానికి గదిలోకి వెళ్ళబోయి ఆగిపోయింది లోపల స్నేహితురాళ్ళిద్దరూ పెళ్ళి గురించే మాట్లాడుకుంటున్నారు తను లోపలకు వెళ్ళితే టాపిక్ ఆపేస్తారు అందుకనే బయటే నిలబడింది రాజ్యం వింటూ

అయితే మీ నాన్నగారు చూసిన సంబంధం నీకిష్టమేనన్న మాట అంది లలిత

నీ అభిప్రాయం ఏమిటో చెప్పు

భారతీ ఎంచక్కా మంచి ఉద్యోగస్తుడిని చేసుకుంటే హాయిగా ఉండవచ్చు కదా!

మనిషి సుఖ పడాలంటే డబ్బు ఉండాలి ●



సంపాదన ఉద్యోగస్తుడైతే వందలు మాత్రమే.... ఎప్పుడూ ఒకటే బ్రతుకు. బిజినెస్ మేగ్నెట్ లక్షలు, బ్యాంక్ బేలన్స్‌లు, కార్లు సమృద్ధిగా ఇవ్వగలడు. ఒకరిని మనం శాసించవచ్చు.... ఏం కావాలన్నా నిముషాల్లో సంపాదించవచ్చు."

"భారతీ... సంపాదనే ముఖ్య మంటావా! ప్రతీ నిముషం మన కళ్ళముందు భర్త ఉండాలి.... అతని అనురాగం, ప్రేమ కావాలి. ఇవి వ్యాపారస్థుడు ఇవ్వగలడా!"

"ఊర్కో లలితా.... మరీ సెంటిమెంటల్‌గా మాట్లాడుతున్నావు... మగవాడు ప్రతీ నిముషం

## సుఖ తీరాలు

సంపాదనలో ఉంటేనే లక్షలు సంపాదిస్తున్నాడని లోకం మెచ్చుకుంటుంది. భార్యా విధేయుడుగా ఇంట్లో ఉంటే డబ్బు రాదు సరికదా, పెళ్ళాం చేతిలో కీలుబొమ్మ అంటారు.. సుఖానికి ఏ నిర్వచనం ఇచ్చుకున్నా పరవాలేదు.... అయితే ఈరోజుల్లో డబ్బు ఉంటేనే మనకు కావలసిన సుఖం లభిస్తుంది...

ఉద్యోగస్తుడయితే అత్తింటి నుండయినా, కన్నవారి నుండయినా డబ్బు వస్తేనే సుఖపడతాడు.... బిజినెస్‌మేన్ తను కష్టపడి సంపాదిస్తాడు" అంది సీరియస్‌గా భారతి...

మరి వినలేక పోయింది రాజ్యం...

తన ఆలోచన ఏమిటి?

కూతురు అంచనా ఏమిటి?

డబ్బు సుఖాన్ని, అనురాగాన్ని అందిస్తుందా?

భారతి ఆలోచనలో డబ్బుకు ప్రాధాన్యత.....

తన మనసులో ప్రేమానురాగాల ఆధిక్యత.

రాజ్యం మనసు మనసులో లేదు...

తన పంథాలో కూతురు పయనించకూడదనుకుంది....

కానీ.... డబ్బే అవసరమంటుంది భారతి....

రాత్రి వరకు కూతురితో మాట్లాడలేదు రాజ్యం

మాధవవర్మ గారు రాత్రి భోజనాల టైముకు వచ్చారు...

దాడీ..... మీ ఇష్టమే నా ఇష్టం డాడీ".


అనేసి సిగ్గుతో తుర్రుమంది గదిలోకి.

మాధవవర్మ గారు భార్యను చూసారు చిరునవ్వుతో....

ఆ నవ్వులో 'నేను గెలిచాను' అన్న గర్వం తొణికిసలాడింది.

'మీ ఇష్టం'

అంది నెమ్మదిగా రాజ్యం మరోసారి ఓడిపోయాననే బాధతో వచ్చిన కన్నీళ్ళు అతని కంట పడకుండా తల వంచి. □





**Tourist Services in North India**

మా స్వంత డీలక్స్/సూపర్ డీలక్స్ (Video) బస్సులు ఉత్తర భారతదేశమందలి ముఖ్యమైన చారిత్రాత్మక ప్రాంతములు మరియు పుణ్యక్షేత్రములకు ఢిల్లీనగరం, తాజ్‌మహల్, మథుర, బృందావన్, ముస్సోరి, బదరీనాథ్, కేదార్‌నాథ్, హరిద్వార్, జైపూర్, సిమ్లా, కాశ్మీర్, శ్రీనగర్, గుల్మార్గ్, పహల్‌గాం, అమృతసర్, భాక్రాడామ్ మరియు చండీఘర్-నిర్ణీత రోజులలో ఢిల్లీ నుండి బయలుదేరును.

**Available 27,35,50 Seater Super Delux Video Coaches on Contract for Groups. Our receipts are approved for LFC/LTC.**

ఆధునాతన సౌకర్యములతో తెలుగువారిచే ప్రప్రథమముగా నడుపబడుచున్న భోజన ఫలహారశాల మరియు విశ్రాంతి గృహమైన హోటల్ సదరన్ (మా అనుబంధ సంస్థ)లో మీరు ఢిల్లీలో ఉన్నప్పుడు బస చేయవచ్చును.

**65 Rooms with Attached Bath and Toilets, Halls for Groups. Colour T.V. and Lift With Moderate Tariff**

వివరములకు :

**SOUTHERN TRAVELS (Regd)**

**Winners of Transworld Gold Medal**

(ఢిల్లీలోని తెలుగువారి ఏకైక వాణిజ్య సంస్థ)

**Arya Samaj Road Karolbagh**

**NEW DELHI 110 005**

**Phones 572 2210 (6 Lines)**

**Madras Office Ph 31553**

SUVARNA



కొత్తదనం కోరే పాఠకులకు
నవ్యతతో పాటు నాణ్యత గల నవలలు

నవభావాల రచయిత
శ్రీ రావులపాటి సీతారాంరావు రచనలు

త్రిశంకు బాంధవం రు 25-00
(ఆంధ్రప్రభ ఉగాది నవలల పోటీలో బహుమతి పొందిన నవల)

ఊరు మారిపోయింది రు 11-00.
(సాంఘిక నవల)

ఏ ఒకరికి బుక్కైనా పోస్టేజీ ఫ్రీ !!
అడ్వాన్సు లేని ఆర్డర్లు అంగీకరించబడవు

వాహిని పబ్లిషింగ్ హౌస్
గవర్నరుపేట, విజయవాడ-520002
ఫోన్ నెం. 73686

VTS/V/1